ప్రజాస్వరం PRAJASWARAM తెలుగు దినపత్రిక

Bullet Edition

ఆదివారం 24 నవంబరు 2024 | www.prajaaswaramdaily.com | 4 pm




# రేపు ఢిల్లీకి సీఎం రేవంత్

## కేబినెట్ విస్తరణ, కార్పొరేషన్ పదవులపై చర్చ

### ఖర్గే, రాహుల్, ప్రియాంకను కలవనున్న ముఖ్యమంత్రి

హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రేపు ఢిల్లీకి 10 గంటలకు వెళ్తున్నారు. కేబినెట్ విస్తరణపై హైమాండ్ తో చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. కార్పొరేషన్ పదవులపై కూడా చర్చకు రావొచ్చని భావిస్తున్నారు. మంత్రి వర్గ విస్తరణ జరగోవచ్చని సమాచారం తెలుస్తోంది. రేవంత్ సర్కారు డిసెంబరు 9 నాటికి ఏడాది పూర్తి చేసుకోనున్న నేపథ్యంలో మంత్రి వర్గ విస్తరణ జరగవచ్చని సమాచారం. డిసెంబరు రెండో వారంలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహించడానికి ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి. ఈ లోగా మంత్రి వర్గ విస్తరణ పై ఒక క్లారిటీ రానుందని తెలిసింది. అలాగే వయానాడ్ ఎంపీగా గెలిచిన ప్రియాంక గాంధీ, రాహుల్ , పార్టీ అధ్యక్షుడు ఖర్గేను కూడా కలుస్తారని తెలుస్తోంది.

# 5 గంటల పాటు అధికారులను ప్రశ్నించిన ఎన్ హెచ్ఆర్సీ

## 26 వరకు లగచర్ల విచారణ

సంగారెడ్డి : సంగారెడ్డి సెంట్రల్ జైలులో ఎన్హెచ్ఆర్సీ విచారణ ముగిసింది. లగచర్ల రైతులతో ముగ్గురు సభ్యులు మాట్లాడారు. ఎన్హెచ్ఆర్సీ డిప్యూటీ రిజిస్ట్రార్ ముఖేష్ నేతృత్వంలో విచారణ జరిగింది. వికారాబాద్ అధికారులను 5 గంటల పాటు హక్కుల కమిషన్ ప్రశ్నించింది. ఈనెల 26 వరకు లగచర్ల కేసులో విచారణ జరపనున్నట్లు తెలుస్తోంది. నిన్న లగచర్ల గ్రామప్రజలతో కూడా బృందం ఆరోజుల అసలు ఏం జరిగిందని కూడా తెలుసుకుంది.

National Human Rights Commission (NHRC)



# అర్షదీప్ @ రూ.18 కోట్లు

## ఐపీఎల్ వేలం ప్రారంభం

### అందుబాటులో 577 మంది ఆటగాళ్లు

### 204 స్లాట్స్ కోసం 10 ఫ్రాంచైజీలు పోటీ

దుబాయ్ : ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 18వ సీజన్ కోసం ఆటగాళ్ల వేలం మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభమైంది. ప్రక్రియ సౌదీ అరేబియాలోని జెడ్డాలో ఈ వేలం నిర్వహించనున్నారు. మొత్తం 577 మంది ఆటగాళ్లు కాగా,, 204 స్లాట్స్ కోసం 10 ఫ్రాంచైజీలు పోటీ పడనున్నాయి. ఆక్షనీర్ మల్లికా సాగర్... ఫ్రాంచైజీలకు గుడ్ లక్ చెప్పి వేలం ప్రారంభించారు. మొదట పంజాబ్ పేసర్ అర్షదీప్ సింగ్ పేరుతో వేలం షురూ అయింది. ఈ లెఫ్టార్మ్ సీమర్ కోసం విపరీతమైన పోటీ నెలకొంది. అర్షదీప్ సింగ్ కనీస ధర రూ.2 కోట్లు కాగా... సన్ రైజర్స్ అతడిని దక్కించుకునేందుకు హోరాహోరీ పోరాడింది. రూ.18.75 కోట్ల వరకు సన్ రైజర్స్ వేలంలో నిలిచింది. అయితే, పంజాబ్ కింగ్స్ 'రైట్ టు మ్యాచ్' కార్డు ఉపయోగించి రూ.18 కోట్లతో అర్షదీప్ ను సొంతం చేసుకుంది.



# ఆసీస్ లక్ష్యం 534

## కోహ్లీ, జైస్వాల్ సెంచరీలు

### ఆస్ట్రేలియా, ఇండియా తొలిటెస్ట్

పెర్త్: పెర్త్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో ఆస్ట్రేలియాకు భారత్ 534 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఓవర్‌నైట్ స్కోరు 172/0తో మూడో రోజు ఆటను కొనసాగించిన టీమిండియా.. రెండో ఇన్నింగ్స్‌ను 487/6 స్కోరు వద్ద డిక్లేర్డ్ చేసింది. యశస్వి జైస్వాల్ (161) దంచికొట్టగా.. విరాట్ కోహ్లీ (100 నాటౌట్..143 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సలు) సెంచరీతో ఆకట్టుకున్నాడు. కేఎల్ రాహుల్ (77) పరుగులు చేశాడు. నితీశ్ రెడ్డి (38; 27 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సలు) ఆకట్టుకున్నాడు. ఆసీస్ బౌలర్లలో నాథన్ లైయన్ రెండు, స్టార్క్, హేజిల్‌వుడ్, కమిన్స్, మిచెల్ మార్ష్ తలో వికెట్ పడగొట్టారు. కోహ్లీ 16 నెలల తర్వాత టెస్టుల్లో శతకం బాదడం చెప్పుకోదగిన విషయం.

# బీసీ కమిషన్‌తో కవిత భేటీ

## రేపు 11 గంటలకు సమావేశం



హైదరాబాద్ : ఎమ్మెల్సీ కవిత నివాసంలో యూనైటెడ్ ఫూలే ఫ్రంట్, తెలంగాన జాగృతి సమావేశమైంది. బీసీ కుల సంఘాల నేతలు పాల్గొన్నారు. రేపు ఉదయం 11 గంటలకు బీసీ కమిషన్ తో కవిత బృందం భేటీ కానుంది. కులగణన కమిషన్ కు రిపోర్టు అందజేయనుంది.

# 29న దీక్షా దివాస్

## రెండు జాతీయ పార్టీలపై పోరాడుతాం

### కాంగ్రెస్ కబంధ హస్తల నుంచి ప్రజలను కాపాడుతాం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్ : తెలంగాణ పోరాట స్ఫూర్తితో మరోసారి రెండు జాతీయపార్టీలపై పోరాటం చేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలు మోసపోయాయని ఆరోపించారు. ఈనెల 29న అన్ని జిల్లాల్లో దీక్షా దివాస్ కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి ప్రజలను కాపాడుకోవాడానికి మరో సంకల్ప దీక్ష కూడా చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమంలో గానీ, పరిపాలనో గానీ చెరగని ముద్ర వేసిందో దాని మళ్లీ గుర్తు చేసుకుంటూ అక్కడి నుంచి స్ఫూర్తి పొంది మరలా రెండు జాతీయపార్టీలకు బుద్ధి చెప్పేలా కదంతొక్కతామన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని జిల్లాలకు సీనియర్ నాయకులను ఇన్చార్జీలుగా నియమిస్తున్నామన్నారు.

# వరికి బోనస్ చెల్లిస్తున్నాం

## కాంగ్రెస్ నేత కడియం శ్రీహరి



జనగామ: వరికి బోనస్ చెల్లిస్తున్నామని కడియం శ్రీహరి అన్నారు. బీఆర్ఎస్ నాయకులు రైతుల వద్దకు వచ్చి చెక్ చేసుకోవచ్చన్నారు. బోనస్ బోగస్ అంటూ హరీశ్ రావు వ్యాఖ్యలపై ఆయన కౌంటర్ ఇచ్చారు. సన్నాలను అమ్ముకుంటున్న బోనస్ అనేది వారి అకౌంట్లో జమ అవుతోందన్నారు. జనగామ నుంచి జరుగుతోందని ఇక్కడికి వచ్చి వివరాలు తీసుకోవచ్చన్నారు.

బోనస్ అనేది బోగస్ కాలేదు.. బోనస్ నిజమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పింది చేస్తుందని తెలిపారు. రైతులు కూడా ఇది గమనించాలని కోరారు.